విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కాల్వలు, డ్రైన్లు ప్రక్షాళన చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో పలు ప్రాంతాల్లోని పంటకాలవలు, డ్రెయిన్లలో గుర్రపు డెక్క తూడు పేరుకుపోయి అధ్వాన్నంగా మారడంతో పాటు సాగు నీటికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ఆగస్టు 15 వ తేదీ లోపు కాలువలు, డ్రైన్ల ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లోనూ జరగాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో జల వనరుల శాఖ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ సాగు నీటి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తూడు తొలగింపు పనులను జిల్లా మొత్తం ఒకేసారి చేపడితే ఫలితం ఉంటుందన్నారు. కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించిన కొన్ని రోజులకే మళ్లీ వస్తుందని, కాల్వల్లో నీరు ఉండని సమయంలో గుర్రపు డెక్క, కిక్కిస, తూడు తొలగింపునకు శాశ్వత చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పంట కాల్వల్లో, డ్రెయినేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెంట్ ఇంజనీర్ టి జే ఎం ప్రసాద్ బాబు,డ్రైనేజ్ ఈఇ వై. విజయలక్ష్మి, కృష్ణా సెంట్రల్ డివిజన్ పివిఆర్ కృష్ణారావు, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖలకు చెందిన డిఇలు అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ డ్వామా పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఎస్ఓ పార్వతి, ముడా వీసి రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తెహరా సుల్తానా డి సి హెచ్ ఎస్ ఇందిరా దేవి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ జగన్నాథరాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయకుమారి, ఉద్యాన అధికారి జే. జ్యోతి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాముకాటు మందులు అందుబాటులో ఉంచాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో పాము కాటుకు గురై ఎవరూ చనిపోకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి వైద్య ఆరోగ్యం, జగనన్న సురక్ష, స్పందన జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాముకాటుకు గురై ఎవరు కూడా చనిపోరాదని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పాముకాటు మందు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి పాముకాటుకు గురైన వ్యక్తికి సకాలంలో సరైన వైద్యం చేసి ఆదుకోవాలని సూచించారు. అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులు ఫ్యామిలీ ఫిజీషియన్ల వద్ద పాముకాటు విరుగుడు (యాంటీ వీనం) మందు అందుబాటులో సిద్ధంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో దాడులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నేతలు విజ్ఞప్తి చేశారు. స్థానిక అంబేద్కర్ భవనంలో సోమవారం మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై పొంగులేటి జయరాజు ఆధ్వర్యంలో రాజకీయపార్టీల, దళిత సంఘల, పాస్టరలతో కలసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల ముందు తలదించుకునే విధంగా మణిపూర్లో సంఘటనలు జరుగుతున్నాయన్నారు. మణిపూర్‌లో గిరిజన తెగలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ నెల 27వ తేదీన పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌సిపిరెడ్డి, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, గుత్తా చంటి, వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, దళిత సంఘాల నాయకులు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మరణకాండపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఇండియన్ దళిత్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌డివో పద్మావతికి విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు దారం ఉపేంద్ర మాట్లాడుతూ మణిపూర్‌లో క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన కుకీ తెగల వారిపై ప్రత్యర్థులు చేస్తున్న మారణ కాండపై కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, పాశవికంగా అఘాయిత్యాలకు పాల్పడటం యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆటవిక చర్యలకు దిగుతున్న వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను బహిరంగంగా ఉరితీయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మణిపూర్ నిందితులను బహిరంగంగా ఉరి తీయడం కానీ, కాల్చివేయడం కానీ కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు పేర్కొన్నారు. భారతదేశంలోని మణిపూర్‌లో జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. 9వ వార్డులోని అంబేద్కర్, బాబూజగ్గజీవన్‌రావుల విగ్రహాలకు మాజీ జడ్.పి.టి.సి టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దళిత సంఘాలు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నలకుర్తి వెంకట రావు, పైడిపాములు బాబురావు, కొల్లూరి మోహన్, కైతేపల్లి రవి, మునిపల్లి ఏలియా, నలుకుర్తి చంద్రశేఖర్, చింతా ఓంప్రకాష్, అనపర్తి అంబేదక్కర్, పులవర్తి దానయ్య, మునిపల్లి రవి, కైతేపల్లి దానియేలుతో పాటు పలువురు దళిత సంఘ నేతలు పాల్గొన్నారు.

విజయలక్ష్మికి నివాళులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నాయకులలో ఒకరైన, పెదపారుపూడి మాజీ ఎంపీపీ, కాజా విజయలక్ష్మి సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పెదపారుపూడి విజయలక్ష్మి గృహంలో తన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి కాజా విజయలక్ష్మి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగనబోయిన గాంధీ, పార్టీ కార్యదర్శి మేడేపల్లి రవి, నాయకులు సప్పిడి కిషోర్ కుమార్, నాగన బోయిన శ్రీనివాస్ యాదవ్, పాముల పండు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులుగా పొలాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలో రెండు రోజుల గా కురుస్తున్న వర్షాలతో పొలాలన్నీ చెరువులుగా మారాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సరైన తరుణంలో వర్షాలు రావటంతో అన్నదాతలు వరిసాగు గు సమాయత్తమయ్యారు.మండలం లో 975 హెక్టార్లలో ఈ ఏడాది ఖరీఫ్ సాగు జరగనుంది.ఇప్పటికే సుమారు 700 హెక్టార్లలో దమ్ములు చేసి నాట్లు వేశారు.పొలాల్లో కూలీల సందడి నెలకొంది.

కూచిపూడిలో....

మొవ్వ మండలంలో ఆదివారం రాత్రి తెల్లవారులు కురిసిన వర్షంతో పొలాలు చెరువుల మాదిరిగా తయారయ్యాయి. దీనితో వేలాది రూపాయలు వినియోగించి వరి నాట్లు వేసిన రైతులు కన్నీళ్ల పాలైనారు. ఈఏడాది ఖరీఫ్ సీజనుకు ఆదిలోనే హంసపాదనట్లుగా ప్రకృతి పగబట్టంతో అధిక వర్షాలు మూలంగా వరి నాట్లు వేసిన పొలాలు ముంపు పాలవుతున్నాయి. దీనితో తొలకరి ప్రారంభంలోనే రైతులను అతివృష్టి పట్టిపీడిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి కురిసిన దరిదాపు 8 సెంటీమీటర్ల వర్షంతో పంట భూములన్నీనీటి పాలయ్యాయి. దీనితో పాటుడ్రైన్లలో తూటు కాడ కూడాతోడవడంతో రైతులు ఆటుపోట్లతో సతమతమవుతున్నారు.

రైతులను తక్షణమే అందుకోవాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : వర్షాలకు నీటమునిగిన పంటపొలాల రైతులకు ప్రభుత్వము నష్టపరిహారం అందించి అందుకోవాలని అఖిలపక్ష రైతుసంఘాల సమాఖ్య కార్యదర్శి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొల్లా వెంకన్న ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటపొలాలు నీటమునిగి కుళ్లిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారని బొల్లా అన్నారు. సన్న చిన్నకారు రైతులు అప్పులుచేసి తమ పొలాల్లో కొంతమంది వేధలు జల్లడం, కొంతమంది రైతులు ఊడ్పు ఉడ్చి ఉన్నారన్నారు. పెడన నియోజక వర్గంలో రైతులకు ఒక్క పంట ఆధారం కావటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వేసవి కాలంలో డ్రైనేజి అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు సమిష్టిగా కృషిచేసి కాలవల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తుడుకాడలను తొలగించివుంటే రైతులకు ఇంతటి దుస్థి దాపురించేది కాదన్నారు. డ్రైనేజి ,నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వివరంగా రైతుల సమస్యల గురించి వివరించిన ఏ ఒక్క అధికారికూడా వేసవికాలంలో గుర్రపు డెక్క ,తుడుకాడలను తొలగించక పోవడంవల్ల వర్షకాలంలో రైతుల పంటలు నీటమునిగి నష్టాల బారిన పడుతున్నారన్నారు .ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయలని బొల్లా వెంకన్న విజ్ఞప్తి చేశారు.

775 మందికి ధృవపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పలు రకాల ధృవపత్రాలకు అర్హులైన 775 మందికి పంపిణీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వేకనూరు సచివాలయం వద్ద ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ పి శైలజా కుమారి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించి, ధృవ పత్రాలు పంపిణీ చేశారు. ఎం.పి.పి తుంగల సుమతీదేవి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణంలోని మండల కార్యాలయాలకు వెళ్ళకుంగా గ్రామంలోనే వాలంటీర్ల ద్వారా వారికి కావాల్సిన ధృవపత్రాలను అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ సురక్ష కార్యక్రమం పేద ప్రజల పాలిట వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగలవారిపాలెం గ్రామ సర్పంచ్ తుంగల వాసుదేవరావు, ఎం.పి.టి.సి వర్రె నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తుంగల వేణు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, గరికిపాటి వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు, సచివాలయ మండల కన్వీనర్ షేక్ నజీర్ భాషా, తహశీల్ధార్ ఎల్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు...

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను చేరవచ్చని వక్కలగడ్డ పిఏసిఎస్ అధ్యక్షులు హనుమానాల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. వక్కలగడ్డకు చెందిన తొలి తరం కమ్యూనిస్టు పార్టీ నాయకులు గూడూరు బాలకోటయ్య, గ్రామ ప్రథమ సర్పంచ్ దాసరి నాగయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వక్కలగడ్డ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తోడేటి హారిక, మట్టా రేణు శ్రీ, పేటేటి కరుణ మట్టా శ్రీవల్లి లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. గూడూరు బాలకోటయ్య వక్కలగడ్డలో కమ్యూనిస్టు పార్టీ శాఖను స్థాపించి ఎందరో నాయకులను తయారు చేశారని గుర్తు చేశారు. నేడు ఒక్క లగడ్డ గ్రామం అభివృద్ధి పథంలో ముందుందంటే ఆనాడు బాలకోటయ్య నేర్పిన సంస్కరణల ఫలితమేనన్నారు. గ్రామ ప్రథమ సర్పంచిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో దాసరి నాగయ్య చూపిన బాటలో నేటి తరం నాయకులు సైతం నడుస్తున్నారని పేర్కొన్నారు. వారు చూపిన బాటలోనే వారి కుటుంబ సభ్యులు సైతం గ్రామం పై మమకారంతో విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ

అక్రమ చెరువుల తవ్వకాలు ఆపండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పెడన మండలం ఈదుమూడి, నందిగం, కొంకేపూడి పంచాయితీ శివారు. బొడ్డువానిపాలెం గ్రామస్తులు ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు తవ్వకాన్ని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని సోమవారం స్పందనలో కలెక్టర్ రాజా బాబుకు రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం పాత్రికేయులతో పెడన మండలం రైతులు మాట్లాడుతూ గ్రామ పరిధిలో గ్రామ రైతులకు సుమారు 400 ఎకరాలు పొలము ఉన్నది,మా పొలాల సరిహద్దున తూర్పుగోదావరి జిల్లా, భీమవరం వాస్తవ్యులు మురళీకృష్ణంరాజు, శ్రీనివాసరావు అనేవారు మా సరిహద్దు కొంత పొలం తీసుకొని ప్రక్కగా ఉన్న రైతులకు ఎటువంటి సమాచారము తెలియచేయకుండా రెండు, మూడు ప్రొక్లెయిన్లును తీసుకొని వచ్చి చెరువు త్రవ్వి 10 అడుగుల కట్ట పోస్తున్నాడు. అలా వేయటం వల్ల ఎగువున ఉన్న 400 ఎకరాలు భూమిలోని మురుగునీరు. ఏచిన్నపాటి వర్షం పడినా, కాలువలు వచ్చినా మురుగు పోకుండా పంట పొలాలు కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడుతుం దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంట పొలాల మీద ఉన్న రైతులు చిన్నకారు, సన్నకారు రైతులు. ఈ భూముల మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, ఈవిధంగా చెరువులు త్రవ్వి కట్టలు వేయటం వలన పై పొలాలు పాడైపోయి పంటలు పండకుండ బీడు భూములుగా మారిపోయి మా జీవితాలు అస్తవ్యస్తంగా మారుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంటపొలాల మీద మా జీవనాధరం సాగించే రైతులందరూ వలస వెళ్లిపోవడం తప్ప గత్యంతరం లేదని వారు వెల్లడించారు. కావున తమరు విచారించి చెరువులు త్రవ్వకుండా ఆపించి, రైతులకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలగాని లక్ష్మీనారాయణ, ఎర్రం శెట్టి రామాంజనేయులు, పామర్తి కుందేశ్వరరావు, పామర్తి దాసు, జన్ను నాంచారయ్య, జన్ను ఆదినారాయణ, దోమతోటి రంగారావు, రాజులపాటి శ్రీను, నందిగం, కొంకేపుడి కి సంబంధించిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం-కేసు నమోదు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మేడూరు గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారం జరిపిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.వి.సత్యనారారణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మేడూరు గ్రామానికి చెందిన బాలిక ఈ నెల 15వ తేదీన కనిపించడం లేదని తల్లిదండ్రులు స్టేషన్‌లో కేసు నమోదు చేశారని అన్నారు. దర్యాప్తు చేయగా అదే గ్రామానికి చెందిన ప్రస్తుతం విజయవాడలో ఉంటున్న కొడాలి నాగబాబు చాలా కాలం నుండి ప్రేమపేరుతో వెంట పడుతూ మాయమాటలుతో ఆమెను లోంగతీసుకుని కావలి దగ్గర రామవరప్పాడు గ్రామానికి సదరు బాలికను తీసుకువెళ్ళి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆమె ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కొడాలి నాగబాబు, అతనికి సహకరించిన గుండాల సంపత్ కుమార్‌పై 363, 343, 376(1) ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి, నాలుగు, 16 ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని అన్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

వెంకటరమణయ్య 133వ జయంతి

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రంథాలయ ఉద్యమ పితామహులు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య 133వ జయంతి మండలంలోని స్వగ్రామమైన అయ్యంకిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనుమడు విశ్రాంత ప్రొఫెసర్ అయ్యంకి మురళీకృష్ణ తాత జ్ఞాపకార్థం పంచాయతీ పరిధిలోని వలంటీర్లు వినియోగించు కునేందుకు బయోమెట్రిక్.మిషన్లను కొనుగోలుకు నిధులు అందజేశారు. సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, వైస్ సర్పంచ్ రాజులపాటి సుబ్బారావు, అయ్యంకి వెంకటరమణయ్య మనవడు మురళీకృష్ణ, కార్యదర్శి వక్కలగడ్డనరసింహారావు పాల్గొన్నారు.

డిప్లమో పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో మూడు రోజులు జరిగే కూచిపూడి నాట్యంలో సర్టిఫికెట్, డిప్లమో కోర్సుల రాత పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైనాయి. తొలి రోజు కూచిపూడి నాట్యం లోని సర్టిఫికెట్ కోర్స్.లోపరీక్షలు నిర్వహించారు. ఈ కోర్స్ పరీక్షలకు 27 మందికి 23 మంది హాజరు కాగా నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతంరామలింగ శాస్త్రి తెలిపారు. ఈ పరీక్షలకు పరిశీలకునిగా పిఎస్ తెలుగు విశ్వవిద్యాలయం జ్యోతిష్య శాస్త్ర శాఖప్రొఫెసర్ ఆచార్య నూనె వెంకటయ్య, పరీక్షా అధికారిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు కొనసాగగా కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ముఖ్యపరీక్షాధికారిగా వ్యవహరించారు.

ఆనంద్ మృతి

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల వీరపనేని సరోజినీ పార్క్ ముఖ్యదాత వీరపనేని సుబ్రహ్మణ్యం సోదరుడు వీరపనేని ఆనంద్‌కుమార్ (60) సోమవారం హైదరాబాద్‌లో మరణించారు. కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆనంద్ కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు. ఆనంద్‌కు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. అమెరికా నుండి కుమారుడు వచ్చిన తదుపరి 26వ తేదీన అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహిస్తారని జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ తెలిపారు.

డ్రైనేజీల పూడికతీత

విశాలాంధ్ర-చల్లపల్లి : వర్షాలతో జలమయంగా మారిన చల్లపల్లి నారాయణరావునగర్ కాలనీల్లో మురుగుకాల్వల పూడికతీత పనులు చేపట్టారు. డ్రైనేజీ సౌకర్యం సరిగాలేక, పల్లపు ప్రాంతాల్లో ఎక్కడినీరు అక్కడే నిలిచిపోవటంతో వర్షపునీటిని మళ్లించేందుకు యంత్ర సహాయంతో పూడికతీత పనులు చేపట్టి వర్షపునీటిని మళ్లించారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. సుధాకర్లు పర్యవేక్షించారు.

రోడ్లపై నీరు-ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-కూచిపూడి : రహదారులపై పడిన భారీ గోతులు ప్రమాదాలు పాలు చేస్తున్నాయను కుంటే, దీనికి తోడు అధికంగా కురుస్తున్న వర్షాలతో నిలబడిన నీరు మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఈ రోడ్లపై ఏమరపాటుగా ఉంటే ఇంతే సంగతులు. ఈ రోడ్డుతో పాటు మొవ్వమండలంలోని రహదారుల పరిస్థితి ఇంచు మించుగా ఇదే మాదిరిగా ఉన్నాయి. అయితే ఇటీవల అయ్యంకి అడ్డరోడ్డు నుంచి మొవ్వ న్యాయస్థానం వరకు రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న వావిలాల అభినందనీయులు

విశాలాంధ్ర-విజయవాడ : డాక్టర్ ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఫౌండేషన్ ద్వారా వారానికి ఒక చోట ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పట్టణ, గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత శర్మ అభినందనీయులని ఇంటర్నేషనల్ వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డీవీఎస్ రామలింగరాజు ప్రశంసించారు. దుర్గాపుం వాకర్స్ క్లబ్‌లో ఎముకలు, కీళ్లు, నరాలు, కండరాల సమస్యలపై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎంజే నాయుడు ఆరోగ్య సూత్రాలు, వావిలాల వైద్య సేవా నిరతి గొప్పవన్నారు. వావిలాల పర్యవేక్షణలో స్పెషలిస్టు డాక్టర్లు ఎంజే నాయుడు, రవితేజ, వంశీకృష్ణ, సందీప్, జ్యోతి, శ్రావణిలు పాల్గని బీపీ,సుగర్‌లతో పాటు ఎముకల అరుగుదల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వాకర్స్ కుటుంబ సభ్యులు, స్థానికులు 289 మంది వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాపురం వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బొప్పన గాంధీ, ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల వంశీ, కోశాధికారి వెంట్రప్రగడ మురళి, కార్పొరేటర్ కొండాయిగుంట మల్లీశ్వరి, ంటర్నేషనల్ వాకర్స్ జిల్లా కార్యదర్శి పీవీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి : దేవదత్

విశాలాంధ్ర-ఎ.కొండూరు : తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శావల దేవదత్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలో అంశాల గురించి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవదత్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఒక లక్షా ఇరవై రెండు వేల ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి అనుకూల పవనాలు వీస్తున్నాయని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి రోజారాణి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య,మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు, జిల్లా టిడిపి ఎస్టి సెల్ అధ్యక్షులుఅజ్మీర ప్రసాద్ నాయక్, మండల తెలుగు యువత అధ్యక్షులు సాదం నరసింహారావు, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు వేములకొండ సాంబశివరావు, తిరువూరు నియోజకవర్గ మహిళా కార్యదర్శి బలుమూరు నాగ పద్మరమేష్, మాజీ సర్పంచ్ షేక్ శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు మాదాసు సాయిరాం, జిల్లా వాణిజ్య విభాగం నాయకులు ఒంటేరు రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుప్పాల శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు బెజవాడ శంకర్, షేక్ కరిముల్లా, పాగాల అంజి, భీమాల నాగేశ్వరరావు, జంగా కిషోర్, పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో చేరితే క్రమశిక్షణతో కూడిన విద్య

డిప్యూటీ ఎన్‌సీసీ డైరెక్టర్ జనరల్ వీఎంరెడ్డి

విశాలాంధ్ర-గన్నవరం : ఎన్‌సీసీలో విద్యార్థులు చేరితే క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకుంటారని ఎన్‌సిసి ఆంధ్ర తెలంగాణా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వీఎంరెడ్డి అన్నారు. సోమవారం గన్నవరం ఎన్టీఆర్ వెటనరీ కాలేజీ లోని ఎన్ సీసీ క్యాంపస్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి డైరెక్టర్ సంజయ్ గుప్త,గ్రూప్ కమాండర్ ఏ కె రిషి,కమాండింగ్ ఆఫీసర్ సంజయ్ జాధవ్,గన్నవరం వెటనరీ సైన్స్ అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్ డా ఎల్ జయబల్, పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ సం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలైన (1) ఎం/ఎస్. శ్రీ హనుమ ట్రేడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని వెంగల విజయ వెంకట రత్నకుమార్ (రుణగ్రహీత) (2) శ్రీ వెంగల విజయ వెంకట రత్నకుమార్ (సహ-రుణగ్రహీత) (3) ఎం/ఎస్. హోటల్ శ్రీ హనుమకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని వెంగల కవిత (సహ-రుణగ్రహీత) 4. శ్రీమతి వెంగల కవిత (సహ-రుణగ్రహీత) లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **10.05.2023** నాటికి **22,72,778/- (ఇరవై రెండు లక్షల డెబ్బైరెండు వేల ఏడువందల డెబ్బైఎనిమిది రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **మే 16, 2023** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: మే 18, 2023**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **జూలై 22, 2023** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **10.05.2023** నాటికి **10.05.2023** నాటికి **22,72,778/- (ఇరవై రెండు లక్షల డెబ్బైరెండు వేల ఏడువందల డెబ్బైఎనిమిది రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ: ఆస్తి వివరాలు : (ఎఫ్ఎఫ్ఎస్ఎల్‌కు తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు):ఐటెమ్ నం.1: కృష్ణా జిల్లా-కంకిపాడు ఎస్ఆర్ఓ - కంకిపాడు మండలం-ఉప్పులూరు గ్రామ పంచాయతీ ఏరియా-ఉప్పులూరు గ్రామం-రెవిన్యూ సర్వేనం.260/2,3-పాత డోర్ నం.6-115-కొత్త డోర్ నం.5-65-పాత అసెస్‌మెంట్ నం.572-కొత్త అసెస్‌మెంట్ నం.865- ఇందులో అన్ని అనుభవ హక్కులతో 284.96 చదరపు గజాల విస్తీర్ణపు ఆస్తి. **హద్దులు:** తూర్పు: ఉమ్మడి దారి; 38.5 అ॥లు; దక్షిణం: దస్తావేజుదారు ఆస్తి; 68.2అ॥లు; పడమర: పావాన రామకృష్ణ మరియు ఇతరుల ఆస్తి; 36.9 అ॥లు; ఉత్తరం: ఐటెమ్-2ఆస్తి షెడ్యూల్ ఆస్తి;68.4 అ॥లు;

ఐటెమ్ నం.2: కృష్ణా జిల్లా-కంకిపాడు ఎస్ఆర్ఓ - కంకిపాడు మండలం-ఉప్పులూరు గ్రామ పంచాయతీ ఏరియా-ఉప్పులూరు గ్రామం-రెవిన్యూ సర్వేనం.260/2,3-పాత డోర్ నం.6-115-కొత్త డోర్ నం.5-65-పాత అసెస్‌మెంట్ నం.572-కొత్త అసెస్‌మెంట్ నం.865- ఇందులో అన్ని అనుభవ హక్కులతో మొత్తం 9.59 చదరపు గజాల విస్తీర్ణపు ఆస్తి. **హద్దులు:** తూర్పు: ఉమ్మడి దారి; 1.10 అ॥లు; దక్షిణం: ఐటెమ్-1 షెడ్యూలు ఆస్తి; 47.4 అ॥లు; పడమర: దస్తావేజుదారు ఆస్తి; 1.10 అ॥లు; ఉత్తరం: కుంభం భానుమతి ఆస్తి; 47.0 అ॥లు.

శ్రీ వెంగల విజయ వెంకట రత్నకుమార్ సొంత ఆస్తి.

తేదీ : జూలై 25, 2023
ప్రదేశము : కృష్ణా జిల్లా

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ సం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలైన (1) ఎం/ఎస్. జీవధార ప్యూరిఫైడ్ వాటర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని ఎస్.పూర్ణ చంద్రరావు (రుణగ్రహీత) (2) శ్రీ సజ్జల పూర్ణచంద్ర రావు (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి సజ్జల ప్రమీల (సహ-రుణగ్రహీత) లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **10.05.2023** నాటికి **28,03,421/- (ఇరవై ఎనిమిది లక్షల మూడువేల నాలుగువందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **మే 16, 2023** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: మే 18, 2023**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **జూలై 22, 2023** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **10.05.2023** నాటికి **28,03,421/- (ఇరవై ఎనిమిది లక్షల మూడువేల నాలుగువందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ: ఆస్తి వివరాలు : (ఎఫ్ఎఫ్ఎస్ఎల్‌కు తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు):ఐటెమ్ నం.1: కృష్ణా జిల్లా-ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ - ఇబ్రహీంపట్నం మండలం-కేతనకొండ గ్రామ పంచాయతీ ఏరియా-కేతనకొండ గ్రామం- సర్వేనం.15/3సి-డోర్ 8-83- ఇందులో అన్ని అనుభవ హక్కులతో 96.8 చదరపు గజాల విస్తీర్ణపు ఇంటి స్థలం యొక్క ఆస్తి. **హద్దులు:** తూర్పు: ఇతరుల స్థలం; 27.9 అ॥లు; దక్షిణం: పగడాల సంపూర్ణ స్థలం; 31.6అ॥లు; పడమర: 17 అ॥ల వెడల్పు రోడ్డు; 27.9 అ॥లు; ఉత్తరం: ఐటెమ్-2 స్థలం; 31.0 అ॥లు.

ఐటెమ్ నం.2: కృష్ణా జిల్లా-ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ - ఇబ్రహీంపట్నం మండలం-కేతనకొండ గ్రామ పంచాయతీ ఏరియా-కేతనకొండ గ్రామం- సర్వేనం.15/3సి-డోర్ 8-83- ఇందులో అన్ని అనుభవ హక్కులతో 96.8 చదరపు గజాల విస్తీర్ణపు ఇంటి స్థలం యొక్క ఆస్తి. **హద్దులు:** తూర్పు: షేక్ కరీం సాహెబ్ గోడ; 29.0 అ॥లు. దక్షిణం: ఐటెమ్-2 యొక్క స్థలం; 31.0 అ॥లు; పడమర: 17 అ॥ల వెడల్పు రోడ్డు; 29.0 అ॥లు; ఉత్తరం: 18 అ॥ల వెడల్పు రోడ్డు; 29.0 అ॥లు. దీనికోసం సజ్జల పూర్ణచంద్రరావు కలిగియున్న మొత్తం విస్తీర్ణం 193.6 చదరపు గజాల (ఆమె వాటాతో సహా) ఆస్తి.

శ్రీ సజ్జల పూర్ణచంద్రరావు సొంత ఆస్తి.

సం/-

తేదీ : జూలై 25, 2023
ప్రదేశము : కృష్ణా జిల్లా

అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

శ్రమజీవులకు... భూపంపిణీ, సాగు భూములకు పట్టాలివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయడంతో పాటు, పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం తిరువూరు మండలం లోని పెద్దవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ 23వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సీహెచ్ కోటేశ్వరావు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల్లో అన్ని వర్గాల శ్రమజీవుల స్వాధీనంలో ఉన్న అన్ని రకాల భూములకు పట్టాలు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సుల మేరకు పేద ప్రజలకు రెండున్నర ఎకరాల సాగు పంపిణీ చేయాలని కోరారు. భూమి అడవి హక్కుల చట్టాన్ని పరిరక్షించి, చట్ట ప్రకారం గిరిజనులు, ఆదివాసీ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న ఈ చట్టాన్ని కాపాడాలని తెలిపారు. వన సంరక్షణ సమితులు ఏర్పాటు ద్వారా గిరిజనులకు, ఆదివాసీలకు అడివిలో జీవనోపాధిని కాపాడుకోవడం కోసం, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ అటవీ భూముల్లో పండ్ల తోటలు, తినుబండారాలు, చింతపండు మొదలగు అన్ని రకాల పండ్ల తోటలు పెంచుకోవడానికి ప్రభుత్వం హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, ఆగడాలు మరింత పెరిగాయని, మణిపూర్ లో జరుగుతున్న మారణకాండ అందుకు ప్రత్యక్ష నిదర్శనమని కోటేశ్వరరావు ఆరోపించారు. మహిళలను పట్ట పగలు వివస్త్రలను చేసి బహిరంగ ఊరేగించి అత్యాచారాలు, హత్యలు చేస్తుంటే కేంద్రం ఏమి ఎరగనట్లు, తెలియనట్లు చేష్టలుడిగి చూస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఘాతకాలకు ఒడిగట్టి రాష్ట్రాన్ని రావణ కాష్టం లా మారుస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రం మణిపూర్ లో జరుగుతున్న మతోన్మాద శక్తుల ఆట కట్టించి, దోషులను కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ లో మహిళపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, అల్లర్లకు నిరసనగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 25న ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ చిలుకూరి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ నాగుల్ మీరా, మర్సకట్ల త్యాగరాజు, మేకల డేవిడ్ , ఎన్ వనమాలి, ఉన్నం సాంబశివరావు, సిపిఐ తిరువూరు నగర కార్యదర్శి మాలపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం అరుణ పతాకాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు తూము కృష్ణయ్య జండా ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభ అధ్యక్షునిగా షేక్ నాగుల మేర వ్యవహరించారు. ఈ

భూపోరాట యోధుడు... నృసింహాద్రి

భూపోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ నృసింహాద్రి శ్రీనివాసరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని పెద్దవరంలో సోమవారం శ్రీనివాసరావు 11వ వర్థంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గంలో ఉత్తమ కమ్యూనిస్టు నాయకుడుగా పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. సెంటు భూమిలేని నిరుపేదలకు అండగా నిలబడి ఆయన పెద్దవరంలో 300 వందల ఎకరాల ప్రభుత్వ బంజర భూములను పేదలకు దక్కించారని, పెద్దవరం సర్పంచిగా 15 సంవత్సరాలు సుదీర్ఘకాలం సేవలందించారని తెలిపారు. గ్రామంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టి గ్రామ సమగ్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కోటేశ్వరరావు పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ శ్రీనివాసరావు ఈ ప్రాంతంలో వైద్యునిగా పనిచేసుకుంటూ, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, తనకు ఉన్న పరిచయాలతో గ్రామస్తులను కలుపుకొని నియోజకవర్గంలో సీపీఐ బలోపేతానికి పాటుపడ్డారని తెలిపారు. నిబద్ధత గల నాయకుడిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత శ్రీనివాసరావుకే దక్కుతుందన్నారు. కార్యకర్తలను ఆదరించి, వారిన అక్కున చేర్చుకుని ఎంతో ప్రోత్సాహం అందించారని, కార్యకర్తల పట్ల శ్రీనివాసరావు దంపతులు చూపిన అభిమానం కమ్యూనిస్టు ఉత్తమ కమ్యూనిస్టు నాయకుడిగా మంచి పేరు ప్రఖ్యాంతులు గడించి పెట్టాయని ఈ సందర్భంగా కృష్ణయ్య గుర్తు చేశారు. పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే నాగుల్ మీరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ చిలుకూరి వెంకటేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే నాగుల్ మీరా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల డేవిడ్, సింహాద్రి వనమాలి, ఉన్నం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య

విశాలాంధ్ర-నందిగామ: రైతులను వైసీపీ ప్రభుత్వం దగా చేస్తుందనీ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో ప్రతి రైతు రూ.2.45 లక్షల రుణభారంతో ఉన్నారనీ, దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉందని రైతులకు రూ.10 వేల సాయం చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోరుతూ రైతుసంఘం అధ్వర్యంలో నందిగామ రైతుపేట సీపీఐ కార్యాలయం నుంచి గాంధీసెంటర్ ఆర్డీఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమలయ్య, సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ కౌలు రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని, కనీస మద్దతు ధరకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేక పోతున్నారనీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వాలు అటకెక్కించాయనీ మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ఏమాత్రం సిద్ధంగా లేవనీ. 2022 వాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం అమలుకు నోచుకోలేదనీ మరోపక్క ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రజలందరికి ఆహారాన్ని అందిస్తున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయనీ. వంట విపత్తుల నష్టపరిహారం, బీమా పరిహారం సక్రమంగా రైతుకు అందటం లేదనీ, ఫలితంగా రైతు రుణభారంతో కుంగిపోరనీ, వ్యవసాయానికి దూరమవుతున్నాడనీ, కౌలు రైతులు కూడా వ్యవసాయం చేయలేని దుస్థితి దాపురించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతు, కౌలు రైతుకు ఎకరానికి రూ.10 వేలు సాగు సాయం అందించాలనీ, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం (సి2ం50) మద్దతుధరలు కల్పించి చట్టబద్ధత కల్పించాలని. పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాలవిత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90% సబ్సిడీతో అందించాలనీ, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరిం చుకొని ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని అన్నారు. అన్ని పంటలకు సర్వే నెంబరు యూనిట్‌గా పంటల భీమా వర్తింపచేయాలనీ, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలనీ, పెరుగుతున్న పంటల ఖర్చులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రుణాలివ్వా లనీ రైతు, కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలనీ, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలనీ, 50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతి నెల రూ.10 వేల పింఛన్ అందించాలనీ, ప్రకృతి విపత్తులతో నష్టపోయిన ఆహార పంటలకు రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు, ఉద్యాన పంటలకు రూ.లక్ష చొప్పున ప్రతి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ చుందూరు వెంకట సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుటూరి అరుణ్ కుమార్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, రైతు నాయకులు పోల్నిడి నాగభూషణం, బాబు, సిలారు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ సన్నిధిలో రాష్ట్ర ఎస్సీ కమిషనర్ బోర్డు మెంబర్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో ఎస్సీ కమిషన్ బోర్డు మెంబర్, కాలే పుల్లారావు దంపతులు సోమవారం తిరుపతమ్మ తల్లి గోపయ్యస్వామి, సహదేవులను దర్శనం చేసుకున్నారు. వేద పండితులతో దేవస్థానం ప్రధాన అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు, పెనుగంచిప్రోలు సచివాలయం కన్వీనర్ కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, చేని రాంబాబు, చింతామల రాంబాబు, సాలువాలతో పూలదండలతో వారికి ఘన సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ దుర్మార్గ పాలన అంతమొందించాలి

మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, అధికార బిజెపి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించటంలో వైఫల్యం చెందిందని, 80 రోజులుగా మణిపూర్ లో మహిళలపై దాష్టికాలను నియంత్రణ చేయలేని బిజెపి దుర్మార్గ పాలన అంత మొందించాలని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని అన్నారు. 45వ డివిజన్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉప్పలపాటి సుబ్బరాజు భవన్ వద్ద సుఖమంచి చండీప్రియ అధ్యక్షతన జరిగిన డివిజన్ మహాసభకు ముఖ్య అతిథిగా మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గా భవాని పాల్గొన్నారు. అనంతరం మహాసభలో దుర్గా భవాని మాట్లాడుతూ బిజెపి భేటీ బచావో నినాదం ప్రచార, ఆర్భటానికే పరిమితమైందన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారాలు చేసే దుర్మార్గపు ఆకృత్యాలను అరికట్టలేని బిరెన్ సింగ్ ముఖ్యమంత్రిని తొలగించాలని డిమాండ్ చేశారు. దేశంలోనూ, మన రాష్ట్రంలో మహిళల అభివద్దికి, రక్షణకి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, హక్కులను పటిష్టంగా అమలు చేయాలన్నారు. మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ వారి సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని, హక్కులను కాలరాయకుండా చూడాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడిన అనంతరం నూతన కమిటీ ఎన్నికైన సభ్యుల పేర్లను ప్రకటించారు.

నూతన కమిటీ : గౌరవ అధ్యక్షులు పడాల తవుడమ్మ, అధ్యక్షులు కోటి మల్లీశ్వరి, ప్రధాన కార్యదర్శి సుకమంచి చండిప్రియ, కోశాధికారి పంచదార్ల ప్రభావతి, సహాయ కార్యదర్శు లు వల్లంశెట్టి నిలారాణి, గొట్టుపల్లి శాంత, ఉపాధ్యక్షులు పోగిరి మణి, కంది రమణమ్మ, కమిటీ సభ్యులు రౌతు జ్యోతి, బొర్రా గుణసుందరి, అప్పికొండ లక్ష్మీ, అదిమళ్ళ రత్తమ్మ, తలారి రమణమ్మ, పిన్నింటి అప్పయమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు డి రమణమ్మ, అండిమాని నాగమణి, సి హెచ్ పార్వతి, సీపీఐ డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివ ప్రసాద్ రాజు, సహాయకార్యదర్శులు వై జోసఫ్, ఎ సూరిబాబు పిఎన్ఎం గాయకులు ఎస్.కె నజీర్, ఎస్ కే అలీ, దాసరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయవాది గుర్రం జాషువా

సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): దోపిడీ వర్గాలపై తిరుగుబాటు చేసిన అభ్యుదయవాది, కవి దిగ్గజం గుర్రం జాషువా అని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వర రావు కొనియాడారు. సీపీఐ 47వ డివిజన్ సీపీఐ, గుర్రం జాషువా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఐజాక్ యూనిట్ వద్ద జాషువా 52వ వర్ధంతి జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ జాషువాకు చిన్నతనం నుండే సాహిత్యం అన్న, కవిత్వం అన్న చాలా మక్కువ అని తెలిపారు. జాషువా అమ్మ నాన్న గుంటూరుజిల్లా వినుకొండ వాసులు, వీరీ కులాలు వేరవడంతో, వూరి ప్రజలు అంటరానివారుగా చూడటం జాషువాకు చిన్నతనంలోనే బాధనిపించిందన్నారు. అంటరానితనం, అస్పృశ్యతలపై రచనలు చేసి తెలుగు ప్రజల మనసుల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న గుర్రం జాషువా అన్నారు. జాషువా కవితలతో కంఠం విలక్షణంగా ఉంటుందని తెలిపారు. జాషువా తన మిత్రులతో మాట్లాడుతూ తన జీవితం ఎన్నో పాఠాలు నేర్పిందని, తనకు ఇద్దరూ గురువులు అని, మొదటి గురువు పేదరికం, రెండవ గురువు కుల, మత బేధం అని చెప్పగా మిత్రులు అభినందనలు తెలిపారు. వడగాల్పులు తన జీవితం అయితే, వెన్నెల నా కవిత్వం అనేవారని, 1895 సెప్టెంబర్ 28న జాషువా గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో జన్మించారు, 1910 భార్య మేరీ తో వివాహం, 1971 జూలై 24న తుది శ్వాస విడిచిన జాషువా ఎన్నో రచనలు చేశారని, అందులో ప్రాముఖ్యంగా గబ్బిలం, బాపూజీ, కొత్త లోకం, ముంతాజ్ మహల్, నా కథ, పిర్దౌసి, నేతాజీ, ఇలాంటి సాహిత్య, చమత్కార, అభ్యుదయ, రచనలు ఎన్నో చేశారని తెలిపారు. జాషువా స్పష్టతగల సాహిత్యం జనం గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రెడపొంగు యాకోబు, డివి. రమణబాబు, రెడపొంగు మైకిలి, ప్రభుదాసు, ఇరుగు రత్నశేఖర్, టి. ఎలమంద, ఎన్. సూరిబాబు, టిడిపి నాయకులు నాగోతి రామారావు, మల్లెల రాజు, జాషువా కమిటీ మెంబర్లు కే. మరియదాసు, యర్ర దుర్గారావు, జి.ఏసు, ఆర్. చిన్న యాకోబు, ఎస్ మోషే, చీమ శామ్యూల్, కే ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మణిపూర్‌లో జరుగుతున్న హింసా ఘటనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లిప్త వైఖరికి నిదర్శనమని పలువురు ప్రజాసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విస్సన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఈ ఘటనలకు నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. మణిపూర్‌లో మతోన్మాద శక్తుల హింసను నిరోధించటం, శాంతిని నెలకొల్పటంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్, ఐప్వా, ఐద్వా, వ్యకాసం, బహుజన ఐక్యవేదికలకు చెందిన పలువురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు విశ్రాంతి గది ఏర్పాటు చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): పాత గవర్నమెంట్ హాస్పిటల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి, రోగుల కోసం వచ్చే బంధువులకు విశ్రాంతి గదిని ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) విజయవాడ నగర సమితి 25వ మహాసభలో డిమాండ్ చేసింది. నూతన కమిటీ సభ్యులతో సోమవారం హనుమాన్‌పేట, దాసరి భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

మహాసభలో నిర్ణయించిన తీర్మానాలను : మత్తు పదార్థాలను అరికట్టాలి. చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ పై రోడ్లు మరమ్మతులు చేపట్టాలి. నైజాం గేటు నుండి ఎర్ర కట్ట వైపుకు వచ్చే దారిని అనుమతించాలి. విద్యాధరపురంలో లేబర్ డిపార్ట్మెంట్ స్థలంలో స్టేడియం నిర్మాణ ఏర్పాటు చేయాలి. ఇందిరా గాంధీ స్టేడియంలో వాకర్స్ వేని మెరుగుపరచాలి. వన్‌టౌన్ ముంపు సమస్యను పరిష్కరించాలి. ప్రభుత్వ రంగ సంస్థల్లో 2,35,774 ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. భవానీపురం క్రిస్టియన్ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలి, మరొక స్థలం కేటాయించాలి. పటమటలంక చేపల మార్కెట్ వద్ద ఉన్న వైన్ షాపును తొలగించాలి. పటమటలంక చేపల మార్కెట్‌ను, రామలింగేశ్వరనగర్ స్వర్గపురి వద్ద కార్పొరేషన్ స్థలంలో ఏర్పాటు చేసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలి. గుణదల లోపభూయిష్టంగా ఉన్న హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి అని తీర్మానించారు. నూతన కమిటీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ నగర అభివృద్ధికి కృషి చేయాలని తీర్మానించిందని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

సిద్ధార్థ కళాశాలలో గుఱ్ఱం జాషువా వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గుఱ్ఱం జాషువా వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రాచార్యులు (ప్రిన్సిపల్) డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ గుఱ్ఱం జాషువా రాసిన 'గబ్బిలం' సాహిత్య చరిత్రలో ఒక మైలు రాయి అన్నారు. తెలుగు సాహిత్యంలో మొదటి దళితకవిగా పేరు గాంచారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడుతూ కాళిదాసు రచించిన మేఘసందేశంతో పోల్చదగినది గబ్బిలం కావ్యమని అన్నారు. కళాశాల డీన్ రాజేష్ సి. జంపాల మాట్లాడుతూ విశ్వనరుడుగా ఖ్యాతిగాంచిన జాషువా మొదట ఉపాధ్యాయుడుగా, ఆల్ ఇండియా రేడియో వర్థ ప్రొడ్యూసర్గా ఇలా అనేక వృత్తులలో సేవలందించి, అంచెలంచలుగా ఎదిగి సాహిత్య అకాడమీ అవార్డు సైతం పొందారన్నారు. తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ ఎస్. శివకుమార్ మాట్లాడుతూ గుఱ్ఱం జాషువా ఎక్కడైతే ఉన్నత వర్గాలచేత ఛీత్కరించబడ్డాడో వారిచేతనే సత్కరించబడిన వారని, నేటి తరానికి ఆయన స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఈ సభలో తెలుగుశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నీరజ గబ్బిలంలోని ముత్యాల్లాంటి పద్యాలను ఆలపించి, ఆ కావ్యం ఎంత ప్రభావవంతమైందో విద్యార్థులకు వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.వి. రమణమూర్తి ఫిరదౌసి కావ్య విశిష్టతను గురించి వివరించారు. ఈ సభలోని ప్రసంగాలను విద్యార్థులు ఆసాంతం ఉత్సాహంగా ఆలకించారు. ఈ సభలో ముందుగా గుఱ్ఱం జాషువా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

పోలీస్ స్పందనకు 79 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : పోలీస్ స్పందనకు 79 ఫిర్యాదులు అందాయి. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా ఆదేశాల మేరకు క్రైమ్ ఏడీసీపీ పి.వెంకటరత్నం బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. నగదు లావాదేవీలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు 20, సివిల్ వివాదాలకు 07, వివిధ మోసాలకు 12, ఇంటి అద్దె విషయం 02, త్వరితగతిన పరిష్కరించాల్సిన కేసులకు సంబంధించినవి 01, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 22, మొత్తం 79 ఫిర్యాదులును స్వయంగా స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌హెచ్‌లతో సమస్యలను చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

బహిరంగ ప్రకటన

యావత్ ప్రజలందరికీ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా 'ముందడుగు ప్రజా పార్టీ' అనే పొలిటికల్ పార్టీ ప్రధాన కార్యాలయం డోరు నెం. 32-13-1/1, లావణ్య అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. జి3, మొగల్‌రాజపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -520 010. భారతీయ ఎలక్షన్ కమీషన్ వద్ద రిజిస్టర్ అయి ఉన్నది. ఈ పార్టీ యొక్క పేరును 'జై భీమ్ రావ్ భారత్ పార్టీ'గా మార్చడానికి నిర్ణయం తీసుకొనుట జరిగినది. ఈ పార్టీ పేరు మార్పు గురించి ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న ఎడల సహేతుకమైన అభ్యంతరాలతో సెక్రటరీ, (పొలిటికల్ పార్టీ) భారత ప్రధాన ఎన్నికల కార్యాలయం, నిర్వాచన సదన్, అశోక రోడ్డు, న్యూఢిల్లీ -100001, వారికి ఈ పబ్లికేషన్ తేది నుండి 30 రోజుల లోపు పంపించవచ్చును.

ఇట్లు :
N.N. గ్రేస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ముందడుగు ప్రజా పార్టీ.

IN THE COURT OF V ADDL., JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 948/2020

BETWEEN:-
CANARA BANK, IRON CENTER BRANCH, VIJAYAWADA. - PLAINTIFF
AND
SRI RAMA MAHILA DWAKRA GROUP AND OTHERS - DEFENDANTS

1st Defendant:- **Sri Rama Mahila Dwakra Group**, reptd. by its President Devarakonda Kumari and Secretary Badugu Lakshmi, Door No.75-1462, Karakatta South, Bhavanipuram, Vijayawada.
2nd Defendant:- **Devarakonda Kumari W/o. Srinivasa Rao**, President, Sri Rama Mahila Dwakra Group, residing at Door No. 1-3-206, Ambedkar Street, Vidyadharapuram, Vijayawada.
4th Defendant:- **Gandhavarapu Durga W/o.Suresh**, residing at Door No.9- 52-8A, Krsihanveni Street, Kothapet, Vijayawada.
5th Defendant:- **Polavarapu Jayamma W/o. Sambasiva Rao**, residing at Door No.1-3/4-221, Nalugu Stambhala Center, Vidyadhrapuram, Vijayawada.
6th Defendant:- **Ramisetty Durga W/o. Satya narayana**, residing at Door No. 1- 3/7-39, Nalugu Stambhala Center, Vidyadharapuram, Vijayawada.
8th Defendant:- **Yeturu Gayatri W/o.Alla Reddy**, residing at Door No.6-79/7- 204, Sai Sankar Residency, Vijayawada.
10th Defendant:- **Kommu Mangamma W/o. Jamalaiah**, residing at Door No. 1- 3/4-37A, Four Pillar Center, Vidyadharapuram, Vijayawada.
11th Defendant:- **Chendyala Suseela W/o. Naga Raju**, residing at Door No.1- 3-209, Four Pillar Center, Opp: Andhra Bank, Vidyadhara puram, Vijayawada.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on **31-07-2023** for your appearance.

Therefore you are hereby directed to appear on **31-07-2023 at 10.30 A.M**, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.
(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com., B.L., ADVOCATE
#41-9-18, L.R.K. Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13,

బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

ది ఒబెరాయ్ కార్పొరేట్ టవర్, బిల్డింగ్ నం.11, 1వ అంతస్తు, డిఎల్ఎఫ్ సైబర్ సిటీ, ఫేజ్-2, గురుగ్రామ్-122002, హర్యానా, ఇండియా. ఫోన్ : +91 124 4958600, ఇ-మెయిల్ : sarfaesi.bmwfs@bmw.in

అనుబంధం-4-ఎ [నిబంధన 8(6) చూడుము]
స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా.. ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులు సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జి చేయడమైనది. సి&బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనగా సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతికంగా స్వాధీనపర్చుకున్న ఈ స్థిరఆస్తులను ఈ కింద తెలిపినట్లుగా **'ఎక్కడ ఉన్నది ఉన్నట్లు', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా'** ప్రాతిపదికపై విక్రయించబడును.
రుణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు రాబట్టవలసిన బకాయి వివరాలు:

క్రమ సంఖ్య	రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు	రాబట్టవలసిన బకాయి మొత్తం (ఐఎన్ఆర్)
1.	తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సరల్ తల్వార్, శ్రీ సునీల్ తల్వార్, భరతిపూడి శ్రీనివాస్, అరుణ తల్వార్, శ్రీ సాకేత్ తల్వార్, తల్వార్ ఆటో గ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్	31.08.2021 నాటికి **రూ.30,67,29,390/-** (ముప్పై కోట్ల అరవైఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే) ప్లస్ దానిపై విధించబడని వడ్డీ మరియు రుణగ్రహీతలు మరియు హామీదారుల నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన ఖర్చులు

స్థిర ఆస్తి, రిజర్వు ధర, డిపాజిట్ చేయు ధరావత్తు సొమ్ము (ఈఎండీ), ఏదైనా ఉంటే తెలిసిన రుణభారాలు, విక్రయం యొక్క ఇతర వివారాలు ఈ కింది విధంగా:

క్రమ సంఖ్య	స్థిర అస్తి వివరాలు	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ఈఎండీ (ఐఎన్ఆర్)	ఈఎండీ సమర్పణకు చివరి తేదీ &సమయం	వేలం విక్రయం యొక్క తేదీ&సమయం	తనిఖీ తేదీ & సమయం	రుణ భారాలు
1	ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ, విజయవాడ- నూజివీడు రోడ్డు, కుందావారి కండ్రిగ, దగ్గరి డోర్ నం.78-1-15 వద్ద ఆర్.ఎస్.నం.73/4 ఆధారంగా గల 2516.8 చదరపు గజాలు లేదా 2104.3 చదరపు మీటర్ల కొలత ఖాళీ స్థలం మొత్తంగా.	5,81,00,000/-	58,10,000/-	28.08.2023 (సా.05:00 గం.వరకు)	29.08.2023 (మ.01:00 నుంచి 02:00 గం.వరకు)	21.08.2023 (ఉ.10:00 గం. నుంచి సా.05:00 గం.)	తెలి యదు

స్థిర అస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు
సర్ఫేసీ చట్టం, 2002 కింద 30 రోజుల చట్టబద్ధ విక్రయ నోటీసు
పైన పేర్కొన్న బకాయి మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుంచి 30 రోజుల్లోగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారు/తనఖాదారులకు నోటీసు ఇవ్వడమైనది. విఫలమైనట్లయితే బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫేసీ చట్టం, 2002లో పొందుపర్చిన నిబంధనల ప్రకారం ఆస్తిని విక్రయిస్తుందని తెలియజేయడమైనది.

తేదీ: 25.07.2023
ప్రదేశము: విజయవాడ

సం/- అధీకృత అధికారి
బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

స్టాచ్యూటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1)ప్రకారం చట్టబద్ధ 30 రోజుల విక్రయ నోటీసు.
పైన పేర్కొన్న రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/ల రుణానికి సంబంధించి పైన పేర్కొన్న తేదీలో నిర్వహించే ఇ-వేలానికి సంబంధించి దీనిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(5) మరియు 8(6) దీనితో పాటు చదవదగిన రూల్ 9(1) కింద విక్రయ నోటీసుగా కూడా పరిగణించాలి.

షరతులు & నిబంధనలు:
ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును. దీని యొక్క వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందుగా దయచేసి వెబ్‌సైట్‌ను సందర్శించి షరతులు మరియు నిబంధనలను పొందవచ్చును లేదా శ్రీ మౌలిక్ శ్రీమాలి గారిని **9173528727** సెల్ నెంబరుపై/ఇన్‌ప్రీత్ సింగ్ బాత్రా గారిని **9654456771** సెల్ నెంబరుపై సంప్రదించాలి.
1) ఇ-వేలం **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఏదైతే ఉన్నదో అదే విధంగా"** మరియు **"ఏదైతే ఎలా ఉన్నదో అలాగే"** అనే ప్రాతిపదికన నిర్వహించబడును. అధీకృత అధికారికి ఉన్న సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఏదేమైనప్పటికీ, ఔత్సాహిక వేలందారులు తాకట్టులకు సంబంధించి వారే స్వయంగా విచారణ జరుపుకోవాలి, వేలం నిర్వహించే ఆస్తుల యొక్క టైటిల్ యొక్క హక్కులు/క్లైమ్స్/బకాయిలకు సంబంధించి బిడ్ సమర్పణకు ముందుగా విచారణ జరుపుకోవాలి. థర్డ్ పార్టీ క్లైయిమ్స్/రైట్స్/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలాంటి బాధ్యత వహించరని తెలియజేయనైనది.
2) ఆసక్తి గల బిడ్డరుదారులు బిడ్ దాఖలుచేయుటకు ముందు ఆస్తి గురించి తనిఖీ చేసి మరియు తమంతటతాముగా సంతృప్తి చెందడం వారి బాధ్యతగా భావించగలరు. పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో అధీకృత అధికారి నుంచి వేలం కంటే ముందుగా 48 గంటల ముందుగా ఆస్తిని తనిఖీ చేసుకోవాలి. బిడ్డర్ల ద్వారా చట్టబద్ధమైన ప్రభుత్వ బకాయిలను అనగా ఆస్తి యొక్క పన్నులు, సేల్ టాక్స్, ఎక్సైజ్ సుంకాలు తదితరమైన బకాయిలను విద్యుత్ బకాయిలను, మెయింటెనెన్స్ ఛార్జీలను తదితరమైన వాటి గురించి ముందస్తుగా తెలుసుకోవాలి.
3) ఆస్తులను రిజర్వ్ ధర కంటే తక్కువ ధరకు విక్రయించడం జరగదు మరియు వేలంలో పాల్గొనే బిడ్డర్లు ఇ-వేలం కొనసాగుతున్న సమయంలో వృద్ధి చేసుకోవచ్చును. రిజర్వ్ ధర కంటే తక్కువగా కోట్ చేయబడిన బిడ్ తిరస్కరించబడును మరియు అప్పటికే చెల్లించిన ఇఎండి తిరిగి ఇవ్వకుండా జప్తు చేయబడుతుంది.
4) రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్టీజీఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ ద్వారా **బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్** యొక్క ఖాతాపై **(అకౌంట్ నెంబర్ బీఎండబ్ల్యుఎఫ్ 0011017, ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిటిబిఐ 0000002 సిటిబిఐ బ్యాంక్) తేదీ: 28-08-2023** లేదా అంతకంటే ముందుగా ఔత్సాహిక బిడ్డర్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. **చెల్లించిన ఇఎండిపై ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు.**
5) ఇఎండి చెల్లింపు జరిగిన తర్వాత, ఔత్సాహిక వేలందారులంతా దిగువ పేర్కొన్న డాక్యుమెంట్లను సమర్పించాలి. ఇ-మెయిల్ ఐడీ యొక్క వివరాలు: **sarfaesi.bmwfs@bmw.in maulik.sharimali@auctiontiger.net**
ఎ) యుటీఆర్/ఆర్టీజీఎస్ యొక్క రిఫరెన్స్ నెంబర్/ నెఫ్ట్ యొక్క రిఫరెన్స్ నెంబర్ మరియు దీనితో పాటు రద్దు చేయబడిన చెక్కు ద్వారా ఇఎండి చెల్లింపు జరిగిన అక్నాలెడ్జ్‌మెంట్
బి) పాన్, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క స్వీయ ధ్రువీకరణ ఫోటో కాపీలు
సి) బిడ్డర్ల యొక్క పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నెంబర్, ఇ-మెయిల్ ఐడీ డి) ఆన్‌లైన్ ఇఎండి యొక్క రిఫండ్ కోసం బిడ్డర్ యొక్క ఖాతా వివరాలు
ఇ) ఒకవేళ బిడ్డర్ కార్పొరేట్ పర్సన్ అయి ఉన్నట్లయితే దీనికి మద్దతుగా సరైన బోర్డు తీర్మానం
6) ఔత్సాహిక బిడ్డర్లు వారి యొక్క పేర్లను https://sarfaesi.auctiontiger.net పై రిజిస్టర్ చేసుకోవాలి మరియు ఇ-వేలం కోసం యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. ఇఎండి లేకుండా వచ్చే బిడ్స్ తిరస్కరించబడతాయి.
7) వేలంలో విఫలమైన బిడ్డర్లకు వారు చెల్లించిన ఇఎండిని వేలం ముగిసిన తేదీ నుంచి 7 ఏడు పనిదినాల తర్వాత చెల్లించబడును.
8) పైన పేర్కొన్న ప్రకారం రిజర్వ్ ధర వద్ద ఇ-వేలం ప్రారంభించబడును. బిడ్డర్లు వారి యొక్క ఆఫర్ను రూ. 5,00,000/- దీని యొక్క తదనంతరం బిడ్లను పెంచబడును. ఇ-వేలం ముగిసే సమయానికి అత్యధిక మొత్తంలో బిడ్ సమర్పించే బిడ్డరు వేలంలో సఫలీకృతులైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా వేలంలో సఫలీకృతులైన బిడ్డరుకు విక్రయంలో సఫలీకృతులుగా ప్రకటించడం జరుగుతుంది.
9) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయ ధ్రువీకరణ జరిగిన 24 గంటల్లో వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ విక్రయ మొత్తం నుంచి (ఇఎండితో కలుపుకొని) 25శాతం చెల్లించాల్సి ఉంటుంది. **మిగతా 75శాతం మొత్తాన్ని విక్రయ ధర నుంచి లెక్కించి బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా విక్రయ ధ్రువీకరణ జరిగిన 15రోజుల లోపు చెల్లించాల్సి ఉంటుంది** లేదా అధీకృత అధికారిని సంప్రదించి ఇరువురి అంగీకారం మేరకు దీనికి సంబంధించిన కాలపరిమితిని పొడిగించవచ్చును. ఈక్రమంలో అధీకృత అధికారి యొక్క విచక్షణ అధికారం మేరకు నిర్ణయించబడును. ఒకవేళ మిగతా మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే అప్పటికే చెల్లించిన ఇఎండి అధీకృత అధికారి ద్వారా జప్తు చేయబడుతుంది. దీని కోసం అధీకృత అధికారి ఎలాంటి సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదు మరియు ఆస్తిని మరోసారి విక్రయించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఈ క్రమంలో ఎలాంటి క్లైయిమ్లు ఉండవని గమనించాలి.
10) అన్ని రకాల ఛార్జీలు అనగా రవాణా ఖర్చులు, స్టాంప్ డ్యూటీలు, జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు తదితరమైనవి వేలంలో సఫలీకృతులైన బిడ్డర్లు మాత్రమే భరించాల్సి ఉంటుంది.
11) బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనేందుకు వారి యొక్క కార్యాలయం/ వారికి నచ్చిన ప్రదేశం నుంచి పాల్గొనవచ్చును. దీని కోసం అవసరమయ్యే ఇంటర్ నెట్ కనెక్షన్‌ను అతడు/ వారు మాత్రమే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అధీకృత అధికారి మరియు/లేదా సర్వీస్ ప్రొవైడర్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్వర్క్‌లో ఉత్పన్నమయ్యే సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ సరఫరాలో అంతరాయం తదితర సమస్యలకు బాధ్యత వహించరని తెలుసుకోవాలి.
12 పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి ప్రస్తుతం అధీకృత అధికారి యొక్క స్వాధీనంలో ఉన్నది. ఇ-వేలం విక్రయం ముగిసిన తర్వాత మరియు విక్రయించిన మొత్తం పొందిన తర్వాత, సెక్యూర్డ్ ఆస్తులను వేలంలో సఫలీకృతులైన బిడ్డర్‌కు అధీకృత అధికారి ద్వారా అందజేయడం జరుగుతుంది. 13) అధీకృత అధికారి ఎలాంటి బిడ్‌ను లేదా బిడ్లను అంగీకరించడం లేదా తిరస్కరించే అధికారం కల్గి ఉంటారు లేదా విక్రయాన్ని వాయిదా వేయడం/పోస్ట్ పోన్ చేయబడం/ రద్దు చేయడం/ విక్రయం యొక్క షరతులు మరియు నిబంధనల్లో మార్పులను చేపట్టడం వంటివి వేలం కంటే ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు ఎలాంటి కారణం చూపకుండా మార్చుకునే అధికారం అధీకృత అధికారికి ఉన్నదని తెలియజేయనైనది. ఈక్రమంలో అధీకృత అధికారి యొక్క నిర్ణయమే తుది నిర్ణయం మరియు అందరూ పాటించాల్సి ఉంటుంది. 14) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే ఆస్తులను ఎలాంటి చార్జీలు లేకుండా తాకట్టులేకుండా విక్రయించబడును.
15) ఎలాంటి ఛార్జ్, ఆస్తిపై హక్కు, తాకట్టు, ఆస్తి పన్నులు లేదా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు లేదా ఆస్తులకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలకు సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలాంటి బాధ్యత వహించదని తెలియజేయనైనది.
16) ఆస్తులకు సంబంధించి చట్టబద్ధమైన ఎలాంటి అప్పులు లేవు. తదనంతరం ఒకవేళ ఎలాంటి చట్టబద్ధమైన అప్పులు కనుగొనబడినట్లయితే, వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ మాత్రమే వారి యొక్క ఖర్చులు మరియు వ్యయ ప్రయాసలపైనే దీన్ని పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. 17) సర్ఫేసి యాక్ట్ నిర్దేశించిన షరతులు మరియు నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని షరతులకు అనుగుణంగా ఆస్తులను విక్రయించబడును. కాబట్టి బిడ్డర్లంతా వేలంలో పాల్గొనే ముందు బిడ్లను సమర్పించే ముందుగా విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కోరడమైనది.
ఒకవేళ సందేహాలు ఉన్నట్లయితే, దయచేసి బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క సంబంధిత అధికారులను సంప్రదించాలి & ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీ లిమిటెడ్ యొక్క ఇ-మెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in maulik.sharimali@auctiontiger.net

ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): సంతానలేమితో బాధపడుతున్న జంటల కోసం 'ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ' పేరుతో ఎఐ-ఆధారిత ఒక చాట్‌బాట్ ప్లాట్‌ఫారమ్ కార్యక్రమాన్ని సోమవారం ఒయాసిస్ ఫెర్టిలిటీ, విజయవాడ, క్లినికల్ హెడ్ అండ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, డాక్టర్ సుజాత వెల్లంకి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత వెల్లంకి మాట్లాడుతూ వేలాది జంటలు ఐవిఎఫ్ ద్వారా వారి సొంత జన్యుసంబంధమైన బిడ్డను కలిగి ఉండటానికి సహాయపడినందుకు నేను చాలా సంతోషిస్తున్నాననీ తెలుపారు. సంతానసాఫల్య చికిత్స రంగంలో అనేక పురోగతులు సంభవించినప్పటికీ, అవగాహన లేకపోవడం సామాజిక కళంకం కారణంగా చాలా మంది ఇప్పటికీ వేదనతో జీవిస్తున్నారనీ చెప్పారు. ఈ ప్రత్యేక సందర్భంలో, వారి భయాలు, అపోహలు మరియు అజ్ఞానం నుండి బయటపడి, వారు తల్లితండ్రులయ్యే కలలను సాకారం చేసుకోవడానికి ఐవిఎఫ్ చికిత్స తీసుకున్న జంటలందరికీ నేను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

మరణానంతరం నేత్ర దానం

విశాలాంధ్ర-వత్సవాయి : మరణించిన తర్వాత కూడా మరొకరికి కంటి వెలుగును ప్రసాదించారు మండలంలోని మక్కపేట గ్రామానికి చెందిన మల్లెల నాగమణి (50) ఈనెల 12వ తేదీన మక్కపేట గ్రామానికి చెందిన మల్లెల నాగమణి మరణానంతరం ఆమె కోరిక మేరకు భర్త రమేష్ తన భార్య బ్రతికున్నప్పుడే తను చనిపోయిన తర్వాత తన కళ్ళని దానంగా ఇవ్వమని చెప్పడంతో భార్య కోరిక మేరకు తన కళ్ళను ఖమ్మం నేతనిధికి సమర్పించారు... నాగమణి పేరిట ప్రశంసా పత్రాన్ని ఖమ్మం నేత్ర నిధి అధ్యక్షులు ఏ రాఘవరెడ్డి కార్యదర్శి పద్మనాభం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల గాంధీ ప్రశంసా పత్రాన్ని అందజేస్తూ మరణించిన తర్వాత కూడా మరొకరికి మార్గాన్ని చూపాలి అనుకోవడం మహోన్నతమైన వ్యక్తిత్వం అని కొనియాడారు

ఆర్ 5 జోన్లో నిర్మాణాలు నిలిపివేయాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని నినాదంతో హైదరాబాద్ నుంచి అమరావతికి 'రాజధాని టు రాజధాని' పాదయాత్ర చేస్తున్న అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ కొలికపూడి శ్రీనివాస్ కి సోమవారం నాడు మద్దతు తెలిపిన తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మరియు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య. కంచికచర్ల వద్ద శ్రీనివాస్ కి స్థానిక తెదేపా నేతలతో కలిసి మద్దతు పలికిన దేవినేని ఉమామహేశ్వరరావు,తంగిరాల సౌమ్య. మూడు రాజధానుల పేరిట సీఎం జగన్ ఆడుతున్న నాటకాన్ని ఆపాలని, అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్‌ను విధ్వంసం చేస్తూ ఆర్-5 జోన్‌లో చేస్తున్న నిర్మాణాలు నిలిపివేయాలని అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ కొలికపూడి శ్రీనివాసరావు డిమాండ్. 34వేల ఎకరాలు 29వేల రైతు కుటుంబాలు రోడ్డెక్కి పోరాటం చేస్తున్నారు.మహిళలు, దళిత సోదరులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని తాడేపల్లి కొంప నుండి వెంకటాయపాలెం 6 కిలోమీటర్లు రావడానికి వెళ్లడానికి హెలీకాఫ్టర్ లో వస్తున్నాడు పులివెందుల పులి కాదు తాడేపల్లి పిల్లి ఎందుకు భయపడుతున్నావ్ జగన్ రెడ్డి అమరావతి ప్రజా రాజధానిని విధ్వంసం చేసాడు పరదాలు కట్టుకుని వేల మంది పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా రాజధాని అమరావతిలో కార్యక్రమం చేస్తున్నాడు అంటే ఇంతకన్నా సిగ్గుందా హైకోర్టు తీర్పులు లెక్కలేదు సుప్రీంకోర్టు తీర్పులు లెక్కలేదు .. ధర్మాసనం తీర్పును గౌరవించడం లేదు. ఒక సైకో చేతిలో రాష్ట్రం విలవిలలాడి పోతుంది.బాబాయ్ హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్న జగన్ రెడ్డి కుటుంబం .. సిబిఐ చార్జిషీట్ కొంతమేరకు బయటకు రావడంతో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, నన్నపనేని లక్ష్మీనారాయణ, నంబూరు దుర్గారావు, అన్నదాత కృష్ణ, దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలి

వీఎంసీ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్పందన అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వీఎంసీ అదనపు కమిషనర్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లో వారు ఎదుర్కొను ఇబ్బందుల పట్ల అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. గతవారం వచ్చిన సమస్యలపై అధికారులతో సమీక్షించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ స్పందనలో వివిధ సమస్యల పరిష్కారం కోసం 6 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ డీ.వెంకటలక్ష్మి, అమృత పథకం జేడీ డాక్టర్ కేబీఎస్ఎస్.లత, ఎస్ఇ రామమోహన్‌రావు, ఎస్టేట్ ఆఫీసర్ ఓ.శ్రీనివాస్, మేనేజర్ బీ.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అయ్యంకి వెంకట రమణయ్య జయంతి

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : నగరంలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకట రమణయ్య 133 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, సరస్వతీ సామ్రాజ్య అధ్యక్షులు అయ్యంకి మురళి కృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి, అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ ,తన తాతగారు అయిన అయ్యంకి వెంకట రమణయ్య గురించి వివరిస్తూ ఆయన 19 ఏటనే బిపిన్ చంద్రపాల్ ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవ వైపు అడుగు వేశారని తెలిపారు. దేశమంతా గ్రంథాలయాలను స్థాపించిన వ్యక్తిగా , గ్రంథాలయ పితామహ గా పేరు గడించారు అని తెలిపారు. విజయవాడ లోని రామ్మోహన్ గ్రంథాలయం స్థాపనలో అయ్యంకి గారి కృషి ఎనలేనిది పేర్కొన్నారు. అటువంటి మహనీయునికి మనవడిగా పుట్టటం తన పూర్వజన్మ సుకృతం అని అందుకు తనకి గర్వంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ గ్రంథాలయంలో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూన్నాను అని అన్నారు. చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ, మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం, గ్రంథాలయ సంఘాల స్థాపన మొదలగు వాటికోసం అయ్యంకి చేసిన కృషి, సేవలు ఎనలేనివి అని పేర్కొన్నారు. 1914 లో నవంబర్ 14 న ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహా సభను విజయవాడ లో నిర్వహించారు అని తెలిపారు. అందుకు గుర్తుగా 1968 నుండి గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ, మురళీకృష్ణని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.అనంతరం క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ గ్రంథాలయంలో కూచిపూడి నృత్య శిక్షకులు భాగవతుల సీతారామ శర్మ గారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు , ఉపాధ్యాయులు , గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది జి. ఉమరాణి , డి.రమేష్, పాల్గొన్నారు

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సును సోమవారం ఏర్పాటు చేసిన పెనుగంచిప్రోలు ఎస్సై దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎస్ ఐ. మాట్లాడు తూ ఆటో డ్రైవర్లు కచ్చితంగా లైసెన్సు తదితర అన్ని పత్రాలు కలిగి ఉండాలని ముందు సీటులో మహిళలను కూర్చోబెట్టకూడదని, విధిగా యూనిఫాం ధరించాలని,ప్యాసింజర్స్ ని పరిమితి నుంచి ఎక్కించుకోరాదని , మద్యం సేవించి వాహనాలు నడపకూడదని , అతివేగంగా ఆటోలు నడుపుట ప్రమాదకరమని అవగాహన సదస్సులో ఎస్సై దుర్గా ప్రసాద్.తెలిపారు.

మణిపూర్ ఘటనలు భవిష్యత్తులో చూడకుండా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విభజన సృష్టించే రాజకీయాలతో భవిష్యత్తు భారతం ఎన్నో మణిపూర్ ఘటనలను చూడబోయే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు హెచ్చరించారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశం విభిన్న జాతులు, మతాలు, కులాలు, భాషలు, సంప్రదాయాలు,ఆహారపు అలవాట్లు ఉన్న గొప్ప దేశం అలాంటి దేశాన్ని పాలించే వారికి ఎంతో విశాలహృదయం,దూరదృష్టి ఉండాలి. ప్రపంచంలో అత్యధిక నైపుణ్యం కలిగిన యువత ఉన్న దేశం మనది అలాంటి యువతకి కలిసి బతకటం శాస్త్రీయంగా ఆలోచించటం నేర్పిస్తే ప్రపంచంలో రాబోవు అవకాశాలను అందిపుచ్చుకోగలరన్నారు. మణిపూర్ సంబంధించి వీడియోని చూస్తే హిట్లర్ సమయంలో యూదులను చంపే విధానం అలాగే సిరియా,ఆఫ్ఘనిస్తాన్‌లో చూసాము అలాంటి సంఘటనలు ఇప్పుడు మన మణిపూర్‌లో అడవి బిడ్డల మధ్య జరుగుతున్న గొడవల్లో చూస్తున్నామన్నారు. మణిపూర్ ఘటనలో దీర్ఘకాలిక కుట్ర కోణం దాగి ఒక పథకంగా జరిగిందా అన్న అనుమానం వస్తుందన్నారు.మణిపూర్‌లో దాదాపు 55కి పైగా టెర్రరిస్ట్ గ్రూప్‌లు ఉన్న ప్రాంతాల్లో అత్యంత సున్నితమైన దానిపై నిర్ణయం తీసుకోబోయే సమయంలో ది ఆర్మ్‌డ్ ఫోర్స్ స్పెషల్ పవర్ యాక్ట్ (ఎఎఫ్ఎస్‌పిఎ) చట్టాన్ని తీసేయటంలో ఉన్న ఉద్దేశ్యం ఏంటి అన్నారు.రెండు బలమైన వర్గాలతో ముడిపడి ఉన్న సున్నిత మైన అంశాన్ని సింగల్ బెంచ్ తీర్పు ఇవ్వలిసిన అవసరం ఏంటి అలాగే ఆ తీర్పు విషయం లో సుప్రీమ్ కోర్ట్ సూచనలను డివిజనల్ బెంచ్ ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదన్నారు. సుప్రీమ్ కోర్ట్ జోక్యం చేసుకొన్నా కూడా ఆదేశాలను పాటించని పరిస్థితి ఉంటే ప్రభుత్వం జోక్యం కనపడటం లేదా అన్నారు.మణిపూర్ లో అల్లర్లు లను పెద్దన్న పాత్రలో శాంతిని స్థాపించాలిసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే దగ్గరుండి మెజారిటీ వర్గం కోసం మైనారిటీ తెగ మీద లక్ష్యంతో పనిచేసినట్టు అనిపించలేదా అన్నారు.ఇద్దరు మహిళలను వివస్త్రలను చేయటం అత్యాచారం చేసి హత్యలు జరిగితే పోలీసులు ఎందుకు కేసు పెట్టలేదన్నారు. బయట ప్రపంచానికి తెలిసే వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. దేశంలో పథకం ప్రకారం మెజారిటీ ఓట్ల కోసం మైనారిటీలు లక్ష్యంగా పనిచేస్తున్నారా అన్న అనుమానం కలుగుతుందన్నారు. గోద్రా అల్లర్లు ఘటన ఒక పథకం ప్రకారం మైనారిటీ ల మీద దాడులను ఉసిగొల్పింది అన్న అపవాదు ఉన్న పాలకులు దాన్ని కొనసాగింపులో భాగమే మెజారిటీ తెగ వైపున నిలబడి మైనారిటీ తీగమీద దాడులు జరిగేలా ఉసిగొలిపారా అన్నారు.ఈ ఘటనలపై చంద్రబాబు,పవన్ కళ్యాణ్ జగన్ మోహన్ రెడ్డి వంటివారు మాట్లాడక పోవటానికి కారణం బీజేపీ మీద ప్రేమా అది రాజకీయ ప్రయోజనాలు కోసమే అన్నారు.ఒక దేశ ప్రధాని హోదాలో ఉండి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్ చుడండి అంటూ మాట్లాడటం వెనుక ఉద్దేశ్యం దేశంలో మెజారిటీ వర్గాల ఓట్ల కోసం మైనారిటీలను భుచిగా చూపించే ప్రయతనమే అన్నారు.ఇప్పటికైన దేశంలో అన్ని మతాల పెద్దలు మేధావులు ప్రజల మధ్య సఖ్యతకు ప్రయత్నించాలన్నారు.పార్టీలు ఒక మతాన్నో ఒక వర్గాన్నో నెత్తిన పెట్టుకోకుండా అందరం మూకుమ్మడిగా ఇలాంటి హింసా ఘటనలను తిప్పికొట్టాలన్నారు. పార్టీలకు మానవత్వం ఉంటె ఇప్పటికైనా హింసని ఆపేవిధంగా వారి ఆలోచన ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ సభ్యులు బొప్పన రాజశేఖర్‌రావు,పావులూరి ఖాజారావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు,కనకం శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

ఆనగరంలో బేబి చిత్రం యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బేబి చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా ఆ చిత్ర యూనిట్ సోమవారం విజయవాడకు వచ్చి సందడి చేశారు.రాజ్ యువరాజ్ థియేటర్‌లో ప్రేక్షకులతో చిత్ర బృందం మామేకమయ్యింది.చిత్రాన్ని ఆదరించినందుకు ప్రేక్షకులకు హీరో ఆనంద్ దేవరకొండ,హీరోయిన్ వైష్ణవి,హీరో విరాజ్‌అశ్విన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా నెల్లూరు నుంచి తమ విజయ యాత్ర ప్రారంభమైందన్నారు.నగరంలో కొలువైన ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను దర్శించుకొని ప్రేక్షకులను కలుసుకునేందుకు రావడం జరిగిందన్నారు.ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారని,చిన్న చిత్రాన్ని విజయవంతన చేసిన ప్రేక్షకులకు రుణపడి ఉంటామన్నారు.హీరోయిన్ వైష్ణవి క్యారెక్టర్‌కి మూవీలో అందరూ చప్పట్లు కొడుతున్నారని తెలిపారు. కథ విన్నప్పుడు చాలా కొత్తదనంగా అనిపించిందన్నారు.హీరోయిన్ వైష్ణవి మాట్లాడుతూ బేబీ చిత్రంలో అవకాశం రావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఇందులో తన పాత్ర ఎంతో బావుంటుందని,అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. ప్రేక్షకులందరూ చిత్రంలో బాగా నటించాను అనడం చాలా సంతోషంగా ఉందన్నారు.మరోక హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అందరూ ఆదరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రంలో నటించడానికి అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇద్దరు హీరోలు ఒక హీరోయిన్‌తో విభిన్న కథతో ఈ చిత్రం అందరిని అలరించిందన్నారు.ఈ సమావేశంలో చిత్ర దర్శకుడు సాయి రాజేష్,నిర్మాత ఎస్.కె.ఎన్,పాల్గొన్నారు.

ఫ్లిప్ కార్ట్ ఎంఎస్ఎంఈల డిజిటల్ స్వీకరణలో మరింత మెరుగైన ఫ్లిప్ కార్ట్ ఎడ్జ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ వృద్ధిని బలోపేతం చేసే లక్ష్యంతో మెరుగైన విక్రేత కేంద్రీకృత విధానాలతో మరింత సమగ్రమైన విక్రేత పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించే దిశగా తన ప్రయత్నాలను మెరుగుపరిచింది. 'ఫ్లిప్కార్ట్ ఎడ్జ్' కార్యక్రమం కింద ఈ పాలసీలు 2022లో వేసిన పునాదిపై ఆధారపడి ఉంటాయి. ఈ ప్రోగ్రామ్ ఆన్లైన్ వ్యాపార అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో ఫ్లిప్కార్ట్ ప్లాట్ఫారమ్ వ్యాపారాన్ని సులభతరం చేయడంలో వ్యాపారాలకు సహాయం చేయడంపై గట్టిగా దృష్టి పెడుతుంది. ఈ విధానాల అమలుతో, ఆన్లైన్ విక్రేత పర్యావరణ వ్యవస్థ ఇ-కామర్స్ అందించే అపారమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా దాని తదుపరి దశ వృద్ధిని ప్రారంభిస్తోంది.

అంజలి క్లబ్ పీఎస్‌టీలుగా ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : లయన్స్ ఇంటర్నేషనల్ 316డి అంజలి లయన్స్ క్లబ్, దుర్గా తేజ లయన్స్ క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మొదటి సమావేశం సీనియర్ లయన్స్ నాయకులు కొల్లూరి ఆధ్వర్యంలో జరిగింది, భవిష్యత్‌లో క్లబ్ చేయాల్సిన సేవా కార్యక్రమాలు దశ దిశ సభ్యులకు కొల్లూరి సమీక్ష నిర్వహించారు,అంజలి క్లబ్ పి ఎస్ టి లు గా ఎన్నికైన డాక్టర్ వై సుధాకర్,గుర్రం ఏడు కొండలు, డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,సర్వీస్ చైర్ పర్సన్ కొండా యగుంట రాము,దుర్గా తేజ అధ్యక్షురాలు డి.లక్ష్మి కుమారి,కార్యదర్శి ,కోశాధికారులను కొల్లూరి అభినందించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కే.జే.చంద్ర రావును సత్కరించారు. కె, జె,చంద్ర రావు,జడ్.సి వై భవాని, సర్వేశ్వరరావు, ఆనంద్, సురేష్, కొల్లూరి కనక వల్లి,తదితరులు పాల్గొన్నారు.

అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని ప్రతిష్టిపనకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొంది,అనేక అవార్డులు,ప్రేక్షకుల మన్ననలు పొందిన అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రతిష్టించాలని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటి అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్ 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు(చంటి)కు వినతి పత్రం అందజేశారు. స్థలం కేటాయింపు నగర పాలక సంస్థ తీర్మానం కోసం వినతి పత్రాన్ని సమర్పించారు,ఈ సందర్భముగా ఉమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం ప్రతిష్ట అనుమతుల కోసం తన వంతు కృషి చేస్తానని, నాగేశ్వరరావు శత జయంతి సందర్భముగా ఏకగ్రీవంగా కార్పొరేటర్లు అందరూ తీర్మానం ఆమోదానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండాయ గుంట రాము,గుర్రం ఏడు కొండలు,గుర్రం వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పెహ్లా జైసీ బాత్ నహీ పాటను వయాకామ్ 18 భాగస్వామ్యంతో విడుదల చేస్తున్న రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వయాకామ్18 సహకారంతో బాలీవుడ్ మెలోడీని హిప్- హాప్ గల్లితో సమ్మిళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్‌కు శ్రీకారం చుడుతూ చేపట్టిన మొట్టమొదటి సంగీత ప్రయోగం రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్. సంగీతం అనేది అన్ని వయస్సుల వారిలో భావోద్వేగాలను రేకెత్తిస్తుంది. లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని మణిపాల్, భువనేశ్వర్, పూణే, ఇండోర్, డెహ్రాడూన్‌లోని వేలాది మంది సంగీత ప్రియులను తనదైన ప్రత్యేక అనుభూతి ద్వారా ఆకట్టుకున్న రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ నాలుగు ఒరిజినల్ మ్యూజిక్ వీడియోలతో తదుపరి దశలోకి ప్రవేశనుంది.

ప్రైమ్ డే సందర్భంగా దాదాపు 70 శాతం వ్యాపార వృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 11, 12 తేదీల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ప్రైమ్ డే ఈవెంట్‌లో, అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్‌లో భారతీయ ఎగుమతిదారులు దాదాపు 70 శాతం వ్యాపార వృద్ధిని చూశారు. ఈ రెండు రోజుల విక్రయ కార్యక్రమం యొక్క మునుపటి ఎడిషన్లలోని సగటు వృద్ధి రేటును వీరు అధిగమించారు. భారతీయ ఎగుమతిదారులు వివిధ కేటగిరీలతో అత్యధిక వృద్ధి నమోదు చేయటంతో పాటుగా ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు వందల వేల 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించారు. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్‌లో భారతీయ ఎగుమతిదారుల విజయం, దేశవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, స్టార్టప్‌ల మధ్య ఈకామర్స్ ఎగుమతుల పెరుగుదలను నొక్కి చెబుతుంది.

యువతకు అంతర్జాతీయ ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత్‌లోని ఔత్సాహిక, ఆశావహ యువత, రేపటి కోసం జీవితంలో ముందుకు సాగడంలో సహాయపడే తమ ప్రయత్నానికి అనుగుణంగా, భారతదేశపు ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, భారతదేశంలోని అతిపెద్ద ఉద్యోగ శోధన ప్లాట్‌ఫారమ్ అయిన అప్నా భాగస్వామ్యంతో వి యాప్ లో ప్రత్యేకంగా వి జాబ్స్ అండ్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్‌లో 10వేల అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను తన వినియోగదారులకు అందిస్తోంది. వి వినియోగదారులు ఇప్పుడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జపాన్, మలేషియా, రష్యా, జర్మనీ, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలలో తయారీ, సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, కస్టమర్ సపోర్ట్, లాజిస్టిక్స్ మొదలైన రంగాలలో లాభదాయకమైన అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇళ్ళ నిర్మాణానికి వెళ్లే బస్సుల పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : గుంటూరు జిల్లా వెంకటపాలెం, కృష్ణాయపాలెంలో పేద ప్రజలు స్థిర నివాసాలను ఏర్పాటు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా చేపట్టనున్న గృహ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్ళనున్న లబ్దిదారుల వాహనాలను నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం పరిశీలించారు. అనంతరం విజయవాడ నగరంలోని బీఆర్‌టీఎస్ రోడ్, కుమ్మరిపాలెం సెంటర్ షాదిఖానా, భవానిపురం బాబ్బురి గ్రౌండ్, కృష్ణలంక సర్వీసు రోడ్డులో ఏర్పాటు చేసిన బస్సులను పరిశీలించి మాట్లాడుతూ లబ్దిదారులను సురక్షితంగా తీసుకెళ్లి తీసుకుని రావాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, త్రాగునీరు, భోజనం తదితన వసతులు ఏర్పాటు చేయాలనీ సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు 7న తిరుపతిలో 'ఓబీసీ' మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం గ్రౌండ్లో ఆగస్టు 7న బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మహాసభ పోస్టర్ విడుదల చేశారు.అనంతరం నిర్వమించిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ దేశంలో మొదటి సారిగా బీసీలకు విద్యారం గంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఏపీ సింగ్ ప్రకటించిన రోజు అయిన ఆగస్టు 7వ తేదీని 'బీసీ మండల్ డే గా వ్యవహరిస్తూ మాజీ న్యాయమూర్తి ఈశ్వరయ్య అధ్వర్యంలో ప్రతి ఏటా పలు రాష్ట్రాల్లో అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది ఎనిమిదో ఒబిసి మహా సభను తిరుపతిలో జరుగుతుందన్నారు.ప్రధాని మోదీ ఒక బీసీ అయినా బీసీల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఎంతో కాలంగా బిసిల కుల గణన చేయాలని కోరినా కేంద్రం స్పందించలేదన్నారు.బిసిల యాభై శాతం రాజకీయ రిజర్వేషన్ బిల్లు పెట్టలేదన్నారు.మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే ఉద్యోగ, విద్య లో మాత్రమే అమలు చేశారన్నారు.26 డిమాండ్‌లను ఈ మహా సభ ద్వారా ప్రకటిస్తాం,బిసిల అభివృద్ధి ఎజెండాతో జరుగుతుందన్నారు.ఈ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించాం వస్తామని సిఎం హామీ ఇచ్చారన్నారు.పార్లమెంటులో ప్రస్తుతం ప్రాతినిధ్యం ఉన్న 36 పార్టీల బిసి నేతలు కూడా వస్తున్నారన్నారు. బిసి లంతా తరలి వచ్చి ఈ సభను విజయ వంతం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కే.ఆల్మన్ రాజు,వందాడి వెంకటేశ్వర్లు, బిసి.రమేష్‌గౌడ్,కుమ్మరి క్రాంతి కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని అర్హత కలిగిన 9, 10వ తరగతులు, ఇంటర్ చదువుతున్న బీసీ, ఈబీసీ, సంచార జాతుల కులాలకు చెందిన విద్యార్థులు ప్రధాన మంత్రి స్కాలర్‌షిప్ స్కీమ్ నిస్తునట్లు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.రుక్మాంగదయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50లక్షలకు మించకుడదన్నారు. సంబంధిత పాఠశాలలు, కళాశాలల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆగస్టు 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు http://yet.nta.ac.iఅను సందర్శించాలని తెలిపారు.

అనర్హులను ఓటర్ల జాబితా నుండి తొలగించాలి

త్రిలోచనాపురం అగ్నికుల క్షత్రియ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ సంఘం సభ్యులు డిమాండ్.

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : త్రిలోచనాపురం అగ్నికుల క్షత్రియ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ సంఘంలో ఓటర్ల జాబితాలో అనర్హులను చేర్చారని వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మూలపాడు లో జరిగిన కార్యక్రమంలో సంఘం సభ్యులు కోటేశ్వరరావు మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ ఫీల్డ్ లేబర్ కోపరిటివ్ సొసైటీ 52 మంది సభ్యులతో ప్రారంభమైతే కొందరు అక్రమార్కులు గతంలో 20 మందిని చేర్చి 72 మందికి అవకాశం కల్పించి ఎన్నికలు జరిపారు. ఇప్పుడు మరలా కొత్తగా ఎటువంటి అర్హత లేనటువంటి వారిని ఇప్పుడు కూడా జనరల్ బాడీకి కనీసం సమాచారం ఇవ్వకుండా 26 మందిని చేర్పించి ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. కావున అర్హత లేనటువంటి వారిని తొలగించి అర్హత కలిగిన సభ్యులు మాత్రమే ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతున్నామనీ తెలిపారు.%చీ% కోటేశ్వర రావు, కన్నా దుర్గ, చిప్పల నాగేశ్వరరావు, సైకం శ్రీ రామయ్య, కొక్కిలిగడ్డ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ అనే రామరాజ్యంలో సీతకి కష్టాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మణిపూర్ అనే రామారాజ్యంలో సీతకు కష్టాలు వచ్చయని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా అన్నారు. సోమవారం విజయవాడ పంజా సెంటర్‌లో ఎంసీపీఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రం లో మహిళ పై జరుగుతున్న అత్యాచారాలు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అంటే బలాత్ కార్ జనతా పార్టీ అని బలా త్ కార్ అంటే (అత్యాచారాలు)అని డబల్ ఇంజ న్ సర్కార్ అంటే అత్యాచారాలు సర్కార్ అని రామరాజ్యం లో సీతకి కషాలు వచ్చయని ఆరోపించారు. భేటీ పడావో -భేటీ బచావో డబల్ ఇంజన్ సర్కార్ లో అసాధ్యం అని దీనికి నిదర్శనం మణిపూర్ సంఘటలేన్నారు. మోడీ విదేశీ పర్యటన లు ఆపి మణిపూర్ పర్యటన చేయాలని చెప్పారు. అని అత్యాచారాల నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు సలీం, విజయవాడ అర్బన్ కార్యదర్శి అజాజ్, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర అధ్యక్షులు సుభాని, గిరిజన నాయకుడు జటావత్ రామారావు నాయక్, అజీస్, ఖుర్షి ద్,అన్వర్, రేష్మ, మెహెరూన్నిసా, సుల్తానా, చిలక మస్తాన్, అజ్జు, నిసర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఉద్యోగుల-కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల యొక్క దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న క్రింద పేర్కొన్న న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎ.పి. విద్యుత్ సంస్థల యాజమాన్యానికి అనేక పర్యాయాలు విన్నవించుకున్నప్పటికి ఇప్పటివరకు పరిష్కరించలేదు.దాంతో చేసేదిలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి దశాలవారీ ఉద్యమానికి పిలుపునిస్తున్నాం అని జెఎసి ఛైర్మన్,సెక్రటరీ పి.చంద్రశేఖర్, సెక్రటరీ పి.ప్రతాప్ రెడ్డి తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ ఎంప్లాయస్ జాయింట్ యాక్షన్ కమిటీ(ఏపిసిపిడిసిఎల్ డిస్కం జెఏసి) అధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సియస్,సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రత్యక్ష చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం విద్యుత్ సంస్థలలో పనిచేయు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ. 2. 01.02.1999 నుండి 31.8.2004 మధ్య రిక్రూట్ అయిన ఎ.పి విద్యుత్ సంస్థల ఉద్యోగులకు జిపిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలి జెఎల్ఎమ్ గ్రేడ్ -2 సేవల క్రమబద్ధీకరణ, మృతుల కుటుంబాలపై ఆధారపడిన వారికి కారుణ్య నియామకాలు అమలు చేయాలి. ఈ సమావేశంలో జెఏసి నాయకులు సాయికృష్ణ ,శేషారెడ్డి,అన్నే శ్రీనివాస్, కె.శ్రీనివాస్, శర్మ, సంజీవరావు, కృష్ణార్జునరావు,టి.అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.